చదువు
ఈనాడు హైదరాబాద్ 10
బుధవారం మే 30, 2018 ■ e-mail: edc@eenadu.in



కోర్సు... ఆపై కొలువు!

ఆసుకూల వాతావరణం, స్నేహపూర్వక ప్రవర్తన ఆస్ట్రేలియా ప్రత్యేకతలు. ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకట్టైన ఈ దేశం విద్య, సేవలు, నిర్మాణం, ఆర్థికం, వ్యవసాయం, పర్యాటక రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.

ప్రపంచంలో అత్యంత నివాసయోగ్యమైన మొదటి పది నగరాల్లో మూడు ఆస్ట్రేలియాలోనే ఉన్నాయి. అవి.. మెల్‌బోర్న్, అడిలైడ్, పెర్త్. వీటితోపాటు సిడ్నీ, బ్రిస్‌బేన్, కాన్‌బెర్రా లాంటి ప్రధాన నగరాలున్నాయి. ఇక్కడి ప్రధాన నగరాల్లో, విశ్వవిద్యాలయాల్లో అత్యధికంగా కాస్మోపాలిటన్ వాతావరణం కనిపిస్తుంది. అక్కడి జీవనశైలి, ఆహార విహారాలపై అంతర్జాతీయ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. విదేశీ విద్యార్థులకు ఇది అనుకూలాంశం.

శుభకర్ అలపాటి
గ్లెన్‌ల్ త్రీ

యు.ఎస్.లో విద్యావ్యాప్తానికి వెళ్ళే విదేశీ విద్యార్థులు కరోనా వైరస్ నిబంధనల మొదలైన కారణాల వల్ల 2017లో 26 శాతం తగ్గారు. ఈ తగ్గుదల మనదేశంలో 35 శాతం వరకూ ఉంది. ఇలాంటి విద్యార్థులు ప్రత్యామ్నాయంగా ఎంచుకునే దేశాల్లో ఆస్ట్రేలియా ముందువరుసలో ఉంది.

ఆఫ్ క్యాంపస్‌లోనూ అవకాశం

ఆసెమిస్టర్‌లో పార్ట్ టైమ్ ఉద్యోగాలను క్యాంపస్‌లో చేయటానికి మాత్రమే అనుమతిస్తారు. ఆఫ్ క్యాంపస్‌లో చేయడం చట్ట వ్యతిరేకం. కానీ ఆస్ట్రేలియాలో మాత్రం పార్ట్‌టైమ్ ఉద్యోగాలను ఆఫ్ క్యాంపస్‌లో కూడా చేసే వీలుంటుదు విశేషం. విదేశీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలిగించే అంశమిది. మాస్టర్స్ కోర్సు చదివిన తర్వాత రెండేళ్ళ వర్క్ పర్మిట్ ఇవ్వడం ఇక్కడి ప్రత్యేకత.

2015లో 6,42,949 మంది విదేశీ విద్యార్థులు ఆస్ట్రేలియాలో చదువుకున్నారు. 2016కు వచ్చేసరికి ఇది 10.9 శాతం పెరిగి, విద్యార్థుల సంఖ్య 7,12,884గా నమోదయ్యింది. ఈ కాలవ్యవధిలో ఆ దేశంలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థుల సంఖ్యలో 8.9 శాతం పెరుగుదల (71,992 నుంచి 78,424 మంది) ఓ విశేషం.

ఏడాదికి మూడుసార్లు ఆస్ట్రేలియాలో అడ్మిషన్ల సీజన్ల ఉంటాయి. అవి జులై, నవంబరు, ఫిబ్రవరి. అతి పెద్దదైన జులై ఇన్‌టేక్ ఖచ్చితంగా అదుగుతోంది. దరఖాస్తులకు మరికొంత సమయం ఉంది. మిగతా రెండు సీజన్ల ప్రవేశాల కోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకోవటంపై విద్యార్థులు దృష్టిపెట్టాలి.

ప్రపంచస్థాయి బోధన

ఎన్నో ఆత్యున్నత ర్యాంకులున్న విశ్వవిద్యాలయాలు ఇక్కడున్నాయి. 41కు పైగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో ప్రముఖ విద్యాసంస్థల్లో ఎక్కువ. చాలా యూనివర్సిటీల ప్రొఫెసర్లకు విదేశీల్లో శాశ్వతపదవులున్నాయి.

ఉన్నత విద్య బ్రిటిష్ నమూనా ఆధారితం కావటం వల్ల ఎంచుకున్న రంగంలో ప్రపంచస్థాయి జీవన, శిక్షణ ఇక్కడ దొరుకుతాయి. అదనంగా విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు నాణ్యమైన సమపాయాలు కల్పిస్తున్నాయి. ఆ దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ ఉన్న సుప్రసిద్ధ పరిశోధన కేంద్రాలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవటం వల్ల విద్యార్థులకు శ్రేష్ఠమైన విద్యను అందించగలుగుతున్నాయి.

ఈ దేశంలో నాలుగు రకాల డిగ్రీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

బాండర్ గ్రాడ్యుయేట్: ఈ బ్యాచిలర్ డిగ్రీల్లో చేరటానికి 18 సంవత్సరాలు నిండివుండాలి. కనీస ఆంగ్ల పరీక్ష ఐఈఎల్‌టీఎస్ లేదా టోఫెల్, పీటీఈలలో స్కోర్లుండాలి. ఇంటర్‌లో కనీసం 65 శాతం అవసరం. అయితే 60 శాతం కంటే తక్కువున్నవారు పౌండేషన్స్, డిప్లొమా ప్రోగ్రామ్‌ల్లో చేరవచ్చు.

రిసర్చ్ మాస్టర్స్: దీనిలో చేరాలంటే బ్యాచిలర్ డిగ్రీ (ఆనర్స్) లేదా మాస్టర్స్ ప్రిలిమినరీ సంవత్సరం, పరిశోధన ఆధారిత గ్రాడ్యుయేట్ డిప్లొమా లేదా తగినంత పరిశోధనానుభవం ఉండాలి.

ప్రొఫెషనల్ మాస్టర్స్: బ్యాచిలర్ డిగ్రీ, వృత్తిపరమైన అనుభవం లేదా సంబంధిత వృత్తిపరమైన విస్తృత అనుభవం ఉన్నవారు చేరవచ్చు.

టీఏఏఫ్‌ఈ సర్టిఫికెట్లు (ప్రొఫెషనల్ శిక్షణ, విద్య): అత్యంత నైపుణ్యాలు అవసరమయ్యే ఉద్యోగాల్లో చేరాలనుకునేవారికి ఈ డిగ్రీలు ఉపయోగం. యూనివర్సిటీ డిగ్రీ చదువులకు కూడా ఇదో ప్రత్యామ్నాయ మార్గం.

స్కిల్డ్ ఆక్యుపేషన్ లిస్ట్ (ఎస్ఓఎల్)

మారుతున్న సామాజిక ఆర్థిక అవసరాలను బట్టి ప్రతి ఆరు నెలలకోసారి ఈ జాబితాను తయారుచేసి విడుదల చేస్తారు.

విద్యార్థి వీసా పొందటానికి....

ఏడాది ట్యూషన్ ఫీజు, జీవన వ్యయం, ప్రయాణ ఖర్చులకు సరిపోను డబ్బున్నట్లు ఆధారాలతోపాటు ఓవర్‌సీస్ హెల్త్ ఇన్స్యూరెన్స్ ఉండాలి.

విద్యార్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం కనీసం 5.12 లక్షల రూపాయాలు ఉన్నట్లు ఆధారాలు చూపాలి.

దరఖాస్తుదారులైన విద్యార్థులు వాస్తవంగా విద్యాభ్యాసం చేయాలనే ఉద్దేశ్యంతోనే తాత్కాలికంగా ఆస్ట్రేలియాలో ఉండబోతున్నారని ఇమిగ్రేషన్ విభాగం విశ్వసించటం ముఖ్యం. దీనికోసం ప్రతి దరఖాస్తునూ వివరంగా పరిశీలిస్తారు. ఈ రకంగా వీసా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో జెన్యూన్ టెంపరరీ ఎంట్రన్ట్ (జీటీఈ) అసెస్‌మెంట్ భాగంగా ఉంటుంది. ఈ సందర్భంగా సంబంధిత అధికారి విద్యార్థులతో వారు ఎందుకని ఆస్ట్రేలియాలోనే చదవాలని భావిస్తున్నారో కారణాలను తెలుసుకుని, వాటిపై చర్చిస్తారు. సంతృప్తికరంగా తగిన సమాధానాలు ఇస్తే వీసాను మంజూరు చేస్తారు.

దీనిలో ఉన్న కోర్సుల్లో ప్రవేశం పొందినవారికి అర్హతలను బట్టి వీసా సులభంగా మంజూరవుతుంది. సంబంధిత కోర్సుల్లో చదివి అక్కడే స్థిరపడటానికి అవకాశం ఉండటం ఆస్ట్రేలియాలో పెద్ద అనుకూలాంశం.

2017లో రూపొందించిన జాబితాలో పదికి పైగా ఇంజినీరింగ్ వృత్తులు చోటుచేసుకున్నాయి. కెమికల్, మెటీరియల్స్ సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఆర్థికలార్చరల్, బయోమెడికల్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, కంప్యూటర్ నెట్‌వర్క్స్ అండ్ సిస్టమ్స్ టెలికమ్యూనికేషన్స్ నెట్‌వర్క్స్, ఇంజినీరింగ్ ఈ జాబితాలో ఉన్నాయి.

ఇవి కాకుండా మిగిలినవి. ఐసీటీ ప్రాజెక్ట్ మేనేజర్, ఐసీటీ సెక్యూరిటీ స్పెషలిస్ట్, సిస్టమ్స్ ఆనలిస్ట్, ఆనలిస్ట్ ప్రోగ్రామర్, కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్ట్ మేనేజర్, ఇంజినీరింగ్ మేనేజర్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్, అకౌంటెంట్ (జనరల్).

పీజీకి ఎంత ఖర్చవుతుంది?

మాస్టర్స్ డిగ్రీ చేయాలంటే ఆస్ట్రేలియన్ బ్యాచిలర్ డిగ్రీతో సమానమైన అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసివుండాలి. వీరు ఆస్ట్రేలియాలో కోర్సు పూర్తిచేయటానికి ట్యూషన్ ఫీజు, జైనం దిని ఖర్చుల కోసం తగినన్ని ఆర్థిక వనరులు కలిగివుండటం తప్పనిసరి.

మాస్టర్స్ చేయటానికి ఏడాదికి 8.20 లక్షల నుంచి 15.36 లక్షల వరకూ యూనివర్సిటీని బట్టి ట్యూషన్ ఫీజు ఉంటుంది. ఇక నివాసం, ఇతర జైనందిన ఖర్చులకు 10.39 లక్షలు అవసరం.

ఇంగ్లిష్ భాషా పరీక్షలు



ఆస్ట్రేలియాలో ఆంగ్లంలో బోధించే ప్రోగ్రామ్‌లు 60 వేలకు పైగా ఉన్నాయి. అందుకే అక్కడి యూనివర్సిటీలు తమ కోర్సుల్లో చేరబోయే విద్యార్థులకు మంచి ఆంగ్ల భాషా సామర్థ్యాలుండాలని ఆశిస్తాయి. అన్ని విశ్వవిద్యాలయాలూ ఆది కారికమైన మూడు ఆంగ్ల పరీక్షల స్కోర్లనూ ఆమోదిస్తాయి. వీటిలో ఏదో ఒక దానిలో స్కోరు ఉండాలి. **ఐఈఎల్‌టీఎస్ (అకడమిక్ మాడ్యూల్):** ఓవరాల్ స్కోరు 6.5 (బ్యాండ్ కనీసం 6.0) **టోఫెల్ ఐబీటీ:** టెస్ట్ స్కోరు 79. సెక్షన్లవారీగా కనీసం ఉండాల్సిన స్కోర్లు: లిసనింగ్: 19, స్పీకింగ్: 19, రీడింగ్: 18, రైటింగ్: 22

పియర్సన్ టెస్ట్ ఆఫ్ ఇంగ్లిష్ (పీటీఈ): ఓవరాల్ స్కోరు 50-64 (సెక్షనల్‌వారీ స్కోరు కనీసం 46-58)

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

కాకినాడలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

విశాఖపట్నంలోని ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ వివిధ విభాగాల్లో సైనికుల నియామకానికి కింది జిల్లాలకు చెందిన అవివాహిత అభ్యర్థులకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తోంది. **జిల్లాలు:** శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు/పశ్చిమ గోదావరి, కృష్ణా, యానాం(పుదుచ్చేరి).

విభాగాలు: సోల్జర్ టెక్నికల్, సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్, సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ ట్రేడ్స్‌మెన్, సోల్జర్ క్లర్క్/ స్టోర్ కీపర్.

అర్హతలు: పోస్టును బట్టి ఎనిమిది/ పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్(ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్/ బయాలజీ, ఇంగ్లిష్) ఉత్తీర్ణతతోపాటు నిర్దేశించిన శారీరక ప్రమాణాలు తప్పనిసరి. **ఎంపిక:** ధ్రువపత్రాల పరిశీలన, శారీరక దృఢత్వం/ కొలతలు, వైద్య, రాతపరీక్షల ఆధారంగా. ఎస్ఎస్సీ, స్పోర్ట్స్, ఎక్స్-సర్వీస్‌మెన్ తదితరులకు ప్రాధాన్యం ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ: 20.06.2018. **ర్యాలీ తేదీలు:** జులై 6 నుంచి 15 వరకు.

వేదిక: డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ స్టేడియం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా.

వెబ్‌సైట్: www.joinindianarmy.nic.in

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

అర్హత: నర్సింగ్‌లో బీఎస్సీ(ఆనర్స్)/ బీఎస్సీ/ పోస్ట్ బేసిక్ నర్సింగ్ ఉత్తీర్ణత.

వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య.

ఎంపిక: విద్యార్హత, ఇంటర్వ్యూ మార్కుల ఆధారంగా. **రిజిస్ట్రేషన్ వేదిక** (సర్టిఫికేట్ వెరిఫికేషన్): 10.06.2018. **ఇంటర్వ్యూ ప్రారంభ తేదీ:** 25.06.2018.

వేదిక: వీఎంఎంసీ ఎన్‌ఎస్‌హెచ్, న్యూఢిల్లీ.

వెబ్‌సైట్: www.vmmc-sjh.nic.in

వీఎంఎంసీ ఎన్‌జేహెచ్‌లో స్టాఫ్ నర్సులు

న్యూఢిల్లీలోని వర్ధమాన్ మహావీర్ మెడికల్ కాలేజ్, సఫదర్‌జంగ్ హాస్పిటల్‌లలో ఒప్పంద ప్రాతిపదికన స్టాఫ్ నర్సుల భర్తీ.

పోస్టు-ఖాళీలు: స్టాఫ్ నర్స్- 932.

నిట్ కాలికట్‌లో ఫ్యాకల్టీ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలికట్‌లో తాత్కాలిక ప్రాతిపదిక ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ. **ఖాళీలు:** 102.

విభాగాలు: ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, సివిల్, కెమికల్, సీఎస్ఈ, ఎలక్ట్రికల్, ఈసీఈ, ఎంఈ, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, ఇంగ్లిష్, ఎకనామిక్స్, మేనేజ్‌మెంట్, జర్నలిజం, స్రైంబ్, నానో సైన్స్.

అర్హత: బ్యాచిలర్/ మాస్టర్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత.

ఆసెమిస్టర్ దరఖాస్తు చివరి తేదీ: 06.06.2018.

ఇంటర్వ్యూ తేదీలు: జూన్ 26, 27.

వేదిక: నిట్ కాలికట్, కోజికోడ్, కేరళ.

వెబ్‌సైట్: www.nitc.ac.in

ప్రవేశాలు

తెలంగాణలో డీఫార్మ్సీ కోర్సు

తెలంగాణ ప్రభుత్వం, సాంకేతిక విద్యాశాఖ పరిధిలోని కళాశాలల్లో రెండేళ్ల డిప్లొమా ఇన్ ఫార్మసీ (డీఫార్మసీ) కోర్సు ప్రవేశాలు.

అర్హత: ఇంటర్ (బైపీసీ లేదా ఎంపీసీ) ఉత్తీర్ణత.

ఎంపిక: ఇంటర్ ఆపనల్ సబ్జెక్టుల్లో సాధించిన మార్కుల ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు: 04.06.2018 నుంచి 15.06.2018 వరకు.

వెబ్‌సైట్: http://dtets.cgg.gov.in/

హార్టిసెట్-2018

వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం.. నాలుగేళ్ల బీఎస్సీ(ఆనర్స్) హార్టికల్చర్ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే హార్టిసెట్-2018 ప్రకటన విడుదలచేసింది. సీట్ల సంఖ్య: 83

అర్హత: డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం నుంచి డిప్లొమా(హార్టికల్చర్) ఉత్తీర్ణత.

వయసు: 17-22 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: ప్రవేశపరీక్ష ఆధారంగా.

ఆఫ్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ: 28.06.2018.

పరీక్ష తేదీ: 18.07.2018.

వెబ్‌సైట్: www.drysrhu.edu.in

అంబేద్కర్ వర్సిటీ డిగ్రీ అర్హత పరీక్ష

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ అర్హత పరీక్ష-2018(రెండోసారి)కు దరఖాస్తులు.

కోర్సులు: మూడేళ్ల బీఏ, బీకాం, బీఎస్సీ.

అర్హత, ఎంపిక విధానం: కనీస విద్యార్హత లేని అభ్యర్థులు తప్పనిసరిగా ఈ పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది.

వయసు: 01.07.2018 నాటికి 18 ఏళ్ల నిండి ఉండాలి.

ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ: 20.06.2018.

ప్రవేశపరీక్ష తేదీ: 24.06.2018.

వెబ్‌సైట్: www.braouonline.in

మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.

పవర్‌ఫుల్ ఉద్యోగాలకు ఈఈఈ!

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, వినియోగం, నిల్వ చేయడం వంటి వాటితోపాటు ఎలక్ట్రికల్ పరికరాల డిజైనింగ్, తయారీ, టెస్టింగ్‌లు ప్రధాన విధులుగా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్లు పనిచేస్తారు.

పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించే రంగాల్లో పవర్ ఒకటి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎంసెట్ తర్వాత బీటెక్‌లో ఈ బ్రాంచిని ఎంచుకోవచ్చు.

ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్, టెలీ కమ్యూనికేషన్ సిస్టమ్స్, సంబంధిత పరిశ్రమల్లో ఎదురయ్యే సమస్యలు, అవసరాలకు సంబంధించిన ఇంజినీరింగ్ బ్రాంచి ఇది. కోర్ విభాగాల్లోని కమ్యూనికేషన్, కంట్రోల్ సిస్టమ్స్, సిగ్నల్ ప్రాసెసింగ్, రేడియో ఫ్రీక్వెన్సీ డిజైన్, మైక్రో ప్రాసెసర్స్, మైక్రో ఎలక్ట్రానిక్స్, పవర్ జనరేషన్, విద్యుత్ యంత్రాలకు సంబంధించిన విభాగాలను కూడా ఇందులో నిర్వర్తిస్తారు. ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ పరికరాలు, కంప్యూటర్, దాని సంబంధిత భాగాల తయారీ, రూపకల్పన కూడా ఉంటుంది. ఆటోమేషన్, ఎలక్ట్రానిక్ మెనూ స్టోరేజ్ డివైజెస్, ఇండస్ట్రియల్ రోబోట్స్, సీఏడీ/ సీఏఎం మెషినరీ సదుపాయాలు వీళ్ళ డిజైన్ చేస్తారు.

ఈ బ్రాంచి ఎంచుకోవాలంటే సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో పట్టు ఉండాలి.

ఉద్యోగావకాశాలు

ఈఈఈ చేసినవారికి పవర్ జనరేషన్, ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్స్ అండ్ కంట్రోల్ సిస్టమ్స్, టెలికమ్యూనికేషన్, ఐయిమెడికల్ రంగాల్లో విస్తృత ఉపకాశాలుంటాయి. పవర్ స్టేషన్లు, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్లలో పవర్ జనరేషన్, డిస్ట్రిబ్యూషన్ విభాగాల్లోనూ ఉద్యోగాలు లభిస్తాయి.

డిజైన్ ఇంజినీర్, ప్రాజెక్ట్ ఇంజినీర్, ఇంజినీరింగ్ సెర్వెసెస్ట్, టీవీ ఇంజినీర్, క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, డెవలప్‌మెంట్ ఇంజినీర్, రిలయబిలిటీ ఇంజినీర్, రిసెర్చ్ ఇంజినీర్, సిస్టమ్స్ డిజైన్ ఇంజినీర్, వీఎల్ఎస్ఐ ఇంజినీర్, టెస్ట్ ఇంజినీర్, సేల్స్ ఇంజినీర్ పోస్టుల్లో వీరిని నియమించుకుంటారు. బోధన, పరిశోధన రంగాల్లోనూ ఉద్యోగాలు ఉన్నాయి. ఐటీ రంగంలో ఈఆర్‌పీ సొల్యూషన్స్ కోసం వీరిని తీసుకుంటున్నారు. పవర్ కంట్రోల్‌కి సంబంధించిన ఏసీ, డీసీ ఇండస్ట్రియల్ డ్రైవ్ కంపెనీలు, గృహోపకరణాలకు సంబంధించిన ఎంబెడెడ్ సిస్టమ్స్, ట్రాన్స్‌మిషన్ రంగాల్లో అవకాశాలు ఉన్నాయి. పర్యావరణ అనుకూల విద్యుదుత్పత్తికి ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో తక్కువ వ్యయంతో, ఆకర్షణీయమైన ఆదుపాతన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాలను రూపొందించగలిగిన వారికి గిరాకీ పెరిగింది. సర్క్యూట్ సిస్టమ్స్‌కి సంబంధించి వీరు తమీళ ఆభ్యర్థుల పోటీకి తట్టుకోవాల్సి ఉంటుంది. కోర్ ఎలక్ట్రికల్ రంగంలో కాకుండా ఇతర విభాగాల్లో ఉద్యోగాల కోసం ప్రత్యేక శిక్షణ, సర్టిఫికేషన్ చేయాల్సి ఉంటుంది.

ఎల్‌అండ్‌టీ, బీహెచ్‌ఈఎల్, సెయిల్, కేల్ ఇండియా లిమిటెడ్, బాష్, మోటరోలా ఈతీళ ఇంజినీరింగ ఉత్పత్తులన్నింటిలో ప్రముఖ సంస్థలు.

ఉన్నత విద్య

వీరికి మనదేశంలోనూ, విదేశాల్లోనూ ఉన్నత విద్యకు పలు అవకాశాలున్నాయి. మనదేశంలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్ డిజైన్ అండ్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్, మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్, మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ (ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్)లో ఎంఎస్ చేయడానికి వీలుంది.

ఎనర్జీ సిస్టమ్స్‌లో ఎంఈ/ ఎంటెక్ చేయవచ్చు. విదేశాల్లో అయితే.. ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్, మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎల క్ట్రానిక్ ఇంజినీరింగ్, మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ (ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్)లో ఎంఎస్ చేయడానికి వీలుంది.

నోట్: మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లోని ఏయే అధ్యాయాలపై పట్టు ఉంటే ఈఈఈ బ్రాంచి తీసుకోవచ్చో తెలుసుకోవడానికి www.eenadupratibha.net చూడవచ్చు.